కర్నూలు | నంద్యాల వార్త

9 ఆగస్టు, 2024 శుక్రవారం పేజీలు 4


## చెత్త కేంద్రాలను వినియోగములోకి తీసుకొని రండి



**నంద్యాల, ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి :** వంద రోజుల ప్రణాళికలో బాగంగా నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద తయారి కేంద్రాలను వినియోగములోకి తెచ్చేందుకు ప్రత్యేక శ్రర్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. గురువారము ఫాణ్యం మండల కేంద్రముల బలపనూరు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ స్వచ్ఛ అంద్రలో బాగంగా సృష్టించే తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసు కురావాలనా న్నరు. జిల్లాఓ ఉన్న 325 చెత్త సంపద కేంద్రాలను అక్టోబరు 2 నాటికి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనులు ఇవ్వాలని డిపిఓ మంజువాణిని కలెక్టరు అదేశించారు. క్లాత్ మిత్ర సిబ్బందికి పంచాయితీ నుండి వేత నాలు చెలి ంలచే ప్రాంతాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాల్లో వర్మి కంపోస్టు ఎరువు తయారువుతుందని వేతనాలు చెల్లించని ప్రాంతాల్లో పరిగా జరుగడము లేదని డిపిఓ కలెక్టరు దృష్టికి తీసుకుని వచ్చారు.కొన్ని షెడ్లకు పైకప్పు లేక పోవడముతో చిన్న చిన్న మరమ్మత్తులు నిర్వహణ లేక పోవడము వల్ల కూడా సంపద కేంద్రాలె నిరుపయోగము గామారాయని చెప్పారు. సిబ్బంది వేతనాలకు సంబందించి నిర్వహణపై ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనులు పంపిస్తామని కలెక్టరు చెప్పారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగు అసిస్టెంట్లు ఎఎన్ఎంల నుండి పారిశుద్య కార్యక్రమాలపై కలెక్టరు అరాతీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంత రము అక్కడికి చేరుకున్న ప్రజలతో కలెక్టరు సంభాషిస్తూ సమస్యలపై వివరాలు సేకరిం చాగా రసూల పేటకు వెల్లు దారిలో వంక ప్రవహిస్తుందని బ్రిడ్జి ఏర్పాట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టరును కోరారు. బ్రిడ్జి ఏర్పాటుల ప్రణాళికలో బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు చర్యలు తీసుకుటామని చెప్పారు.

## ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల.. ఆకస్మిక తనిఖీ..!

: మృతి చెందిన డాక్టర్ కుటుంబానికి రూ.25వేలు

: ఆరోగ్య శ్రీ, గర్బణీలకు సీజరీన్‌లు, పలు సేవలపై హర్శం

: మాలోఒకరిని డాక్టర్ వెంకటరమణను కోల్పోవడం బాధకరం

: నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జప్రుల్లా

: ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అన్ని మౌళిక సదుపాయాలు



**ఆత్మకూరు,ఆగష్టు08,ప్రభాతవార్త:** రోగులకు మెరుగైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడంలో వైద్యాధికారులు ముందుంటారని నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జప్రుల్లా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రజా సామాజిక వైద్య కేంద్రంను ఆకశ్మికంగా తనీఖీ చేశారు. వైద్యశాలలో ఆరోగ్య శ్రీ, గర్బణీలకు సీజరీన్‌లు ఆసుపత్రిలో పలు మౌళిక సదుపాయాలపై పరిశీలన చేశారు. పలు సేవలపై హర్శం వ్యక్తం చేశారు. బాలింతలను ఆరోగ్య స్తితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విదాలుగా రోగులకు వసతులు కల్పించే విదంగా వైద్య అధికారులు ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా సీజనల్ వ్యాదుల పట్ల డాక్టర్లు అప్రమత్తంగా ఉండి అన్ని సర్వరోగ నివారణకు వైద ్యం అందించే విదంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్య పనులపై పర్యవేక్షణ చేశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడంపై సంతోషం వ్యక్తం చేశారు. రోగులకు కావాల్సి న వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ముందుంటారని వివరించారు.

**సోదరబావంతో ఉన్న డాక్టర్ వెంకటరమణను కోల్పోవడం బాధకరం...** సోదరబావంతో కలసిమెలసి వైద్యవృత్తిలో పేద ప్రజలకు సేవ చేసేందుకు కలసి చదువుకోని వైద్య వృత్తిలో ప్రభుత్వ ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలు కల్పిస్తూ మంచితనానికి మారుపేరు తెచ్చుకోని సోదరబావంతో ఉన్న మంచి డాక్టర్ వెంకటరమణను కోల్పోవడం బాధకరమని నంద్యాల జిల్లా డిసిఎస్‌హెచ్ వైద్యాధికారి జప్రుల్లా తెలిపారు. డాక్టర్ వెంకటరమణ మృతికి సంతాపం తెలిపేందుకు ఇంటి దగ్గరకు వెళ్లి కుటుంబాని పరామార్శించి ప్రభుత్వం నుంచి మట్టి ఖర్చులకు రూ.25వేలు సహాయంను అందించారు. కుటుంబానికి అన్ని విదాలుగా అండగా ఉంటానని దైర్యం కల్పించారు. వీరి వెంటా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ రాయుడు, ఎపి హంస తాలుక అధ్యక్షులు ల్యాబ్ టెక్నీషియన్ కర్నాకర్, కేపి.మస్తానయ్య, జూనియర్ అసిస్టేంట్ కిరణ్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## బాజా భజంత్రీలు.. ఏకమయ్యేందుకు సిద్దమైన జంటలు..!

- ఎటు చూసినా పెళ్లిల సందడే..
- గత మూడు నెలలుగా లేని వివాహ ముహూర్తాలు..
- ఇక అంతా శుభకార్యాలే..
- పంతుళ్లకు పండుగే పండుగ..
- మొదలైన వివాహాల సందళ్లు.. ఫంక్షన్ హాళ్లు బిజిబిజి..

మూఢంతో మూడు నెలల పాటు నిలిచిన శుభకార్యాలు తిరిగి ఆరంభం అయ్యాయి..ఈ నెల 31వ తేది వరకు సుముహూర్తాలు ఉన్నాయి..దీంతో ఎటు చూసినా పెళ్లీల సందడే సందడి.. ఇక అంతా శుభకార్యాలే.. పురోహితులకు పండుగే పండుగ.. జిల్లాలోవివాహాది కార్యక్రమాలు జోరందుకు న్నాయి.. ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి శుక్ర మూఢమి, దీనికి తోడు గురు మూఢమి రావడంతో ముహూర్తాలకు అవాంతరం ఏర్పడింది.. ప్రస్తుతం శ్రావణమాసం రాకతో శుభముహూర్తాలకు వేళయింది.. ఈ మాసంలో పెళ్లీలు, గృహప్రవేశాలు, శంకుస్థాపన, తదితర కార్యక్రమాలకు మంచి ముహూర్తాలు ఉన్నాయని వేద పండితులు చెబుతున్న విషయం తెలిసిందే..



**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త** గత మూడు నెలల పాటు ఎటువంటి కార్యక్రమాలు లేక వాటిపై ఆధారపడిన వృత్తిదారులు, వ్యాపారులు ఇబ్బంది పడ్డారు..మండపాలు ముస్తాబు చేసేవారు మొదలుకుని పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, ఈవెంట్ల నిర్వహకులు,వస్త్ర దుకాణాలు, కిరాణాలు,పూలు, పండ ్ల వ్యాపారులు, ప్రింటింగ్‌ప్రెస్, నగల దుకాణాల యజమానులు, క్యాటరింగ్ వంటి వాటికి గట్టి దెబ్బ తగిలింది..ఇక మహిళలు మక్కువ చూసే శ్రావణ మాసం రావడంతో ఈ నెల 8వ తేది నుంచి 31వ తేది వరకు శుభకార్యాలకు, ముహూర్తాలుఉన్నాయి..

పలు వర్గాలు బిజీబిజీ:-

శుభకార్యాలకు సీజన్ మొదలు కావడంతో పలు వర్గాల వారికి చేతినిండా పని దొరకుతుంది.. ఇందులో పురోహితుల నుంచివిద్యుత్ అలంకరణ, కళ్యాణ మండపాలు, బాజాభజంత్రీలు, బ్యూటీషియన్‌లు, షామియానా, వంట మాస ్టర్లు, ట్రావెల్ ఏజేన్సీలకుఇలా అనేక రంగాల వారికి ఉపాధి అధికంగా లభించబోతుంది.. ముందుగానే ఫంక్షన్ హాల్ బుక్ చేసుకోవడంలాంటివిబుక్ చేసుకోవాలి..లేదంటే అనుకున్న కళ్యాణ మండపాలు దొరకడం కష్టంగా భావించవచ్చు.. ఇదే సందర్బంలో బాజా భజంత్రీల వారిని, పండితులను, వంటవారిని లేదా క్యాటరింగ్ వారిని ఇంకా డెకరేషన్ చేసే వారిని ఇలా ముఖ్యమైన వర్గాల వారిని ముందుగానే మాట్లాడుకుని అడ్వాన్సు ఇవ్వడం వలన పెళ్లీలు అనుకున్న విధంగా జరిగే అవకాశాలు ఉన్నాయి..

ఈ మాసంలో శుభ ముహూర్తాలు ఇవే:-

శ్రావణ మాసం సెప్టెంబరు 3వ తేదితో ముగుస్తున్న కారణంగా అమావాస్య ముందు అంఏ ఈ నెల 31వ తేది వరకే కార్యక్రమాలనుముగించుకోవాలని పండితులు చెబుతున్నారు..ముఖ్యంగా పెళ్లీలకు శుభ ముహూర్తాలు వచ్చేశాయని వేద పండితులు చెబుతున్నారు...ఈ క్రమంలోనే ఆగస్టు నెల 8,9,10,11,15,17,18,22,23,24,28,30,31 తేదీలలో వివాహ ముహూర్తాలు ఉన్నట్లు పండితులుతెలుపుతున్నారు.. కాగా శంకుస్థా పనలు, గృహప్రవేశాలకు ఇప్పటికే చాలా మంది అనువైన ముహూర్తాలను నిర్ణయించుకున్నారు.. పండుగలు సందడి ఈ నెలలోనే ఉంది.. ఈ నెల 8వ తేదిన నాగులచవితి, 9న నాగుల పంచమి, 16న వరలక్ష్మి వ్రతం, 19నరాఖీ పౌర్ణమి, 27న కృష్ణాష్టమి ఉన్నాయి.. 5,12,19, 26, సెప్టెంబరు 2 తేదీలలో శ్రావణ సోమవారాలు, 9, 16, 23, 30 తేదీలలో శ్రావణ శుక్రవారాలు, 10, 17, 24, 31 తేదీలల్లో శ్రావణ శనివారాలు ఉన్నాయి.. దీంతో ఈ రోజుల్లో పూజలు, నైవేధ్యాల కార్యక్రమాలతో ప్రజలు బిజీగా ఉండే అవకాశం ఉంది.. ఈ నెల రోజుల పాటు ఎటు చూసినా సందడి వాతావరణం కనిపిస్తోంది.. ఇప్పటికే పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న వారు నిశ్చయ తాంబూలాలు మార్చుకుని వివాహానికి సిద్ధమవుతున్నారు..వివాహాలు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో కళ్యాణ మండపాలు దగ్గర నుంచి అనుబంధ రంగాలకు భారీగా డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు.. ఏ ఫంక్షన్ హాలు చూసిన ముందస్తు బుకింగ్‌లే కనిపిస్తున్నాయి.. శ్రావణ మాసంలో ఆగస్టు 8 నుంచి31 వరకు నాలుగైదు రోజులు మినహా దివ్యమైన ముహూర్తాలు ఉన్నాయి.. సెప్టెంబరులో మళ్లీ భాద్రపద మాసం శూన్యమాసం కావడంతో వివాహ ముహూర్తాలు ఉండవని పురోహితులు తెలుపుతునా న్నరు..

## నగరపాలక సాంకేతిక "వెలుగులు"



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 8, ప్రభాతవార్తః** నగరంలో విద్యుత్ దీపాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కుంటున్నట్లు నగరపాలక కమిషనరు పివి రామలింగేశ్వర్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో దాదాపు 25 వేల వీధి దీపాలున్నాయని వాటికి అనుసంధానంగా 986 సిసిఎంఎస్ బాకు ్సలున్నాయన్నారు. ఒకొక్క సిసిఎంఎస్ బాక్సుకింద 100 నుంచి 200 వరకు వీధి దీపాలున్నాయన్నారు. వీటన్నింటిని అన్‌లైన్ మానిటరింగ్ సిస్టం (ఓఎంఎస్)పరిధిలోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభించామని కమిషనరు పేర్కొన్నారు. దీని ద్వారా మరమ్మత్తులకు గురైన వీధి దీపాలను వేగంగా గుర్తించవచ్చని, తద్వారా తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోచ్చున్నారు. ప్రజల నుండి ఫిర్యాదలు వచ్చి పరిష్కారం చేసే ప్రక్రియ జాప్యం జరుగుతుండడంతో ఈనిర్ణయం తీసుకున ్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి గురువారం ఎమినిటిస్ సెక్రెటరీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కమిషనరు వాటేజ్‌ల వారిగా వీధి దీపాల వివరాల సర్వే ప్రారంభించి రెండు రోజుల్లో పూర్తిచేయాలని అదేశించారు.

## సీతారామపురం హత్య కేసులో మరికొంత మంది అరెస్టు

నంద్యాల,అగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి

సీతారామపురం వైసిపి నేత పసుపులేటి సుబ్బరాయుడు హత్య కేసులు యస్‌పి పర్యవేక్షలో డియస్‌పి రవీంద్రానదరెడ్డి అద్వర్యంలో సిఐ షేక్ ఇస్మాయిల్,యస్ఐ మల్లికార్జున,బండిఅత్మకూరు ,గోసా ్పడు యస్ఐలు కలిసి సుబ్బరాయుడు హత్యకేసలు మరికొంత మంది నిందితులను అరెస్టు చేశారు ఈనెల 3వ తేదిన పసుపు లేటి సుబ్బరాయుడు హత్య గావించ బడ్డారు ఇందులో గత రెండు రోజులు క్రితము 11మందిని అరెస్టు చేయగా గురువారము మరికొంత మందిని అరెస్టు చేశారు అందులో బాగంగా బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి కొరప్రోలు బారత్‌రెడ్డి,కొరప్రోలు తులసీశ్వరరెడ్డి షక్ ముబైతుల్లాహ్,కందుల రామభూపాల్‌రెడ్డి దూదేకుల ఖాసింలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచారు.

## చట్టాల పై అవగాహన పెంచుకోండి



– డోన్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్

**బేతంచెర్ల, ఆగస్టు8, ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థ ద్వారా అందే సేవలను పొందేందుకు ప్రతిఒక్కరు చట్టాల పై అవగాహన పెంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డోన్ జూనియర్ సివిల్ జడ్జ్ రాహుల్ అంబేద్కర్ హితవు పలికారు. గురువారం మండల పరిధిలోని బుగ్గానిపల్లెతండా, గోరుమానుకొండతండాల్లో సర్పంచ్‌లు దేవిబాయి, కోడె వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగిన న్యాయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తలెత్తే పలు సమస ్యలకు న్యాయ వ్యవస్థ ద్వారా ఉన్న పరిష్కారాలను చూపించడం జరిగింది. అలాగే ఆస్తి పంపకాలు, ఇతర భూ తగాదాల విషయంలో ఎలా వ్యవహరించాలి వాటికి న్యాయవ్యవస్థలో ఉన్న చట్టాలేవి అన్న వాటి పై అవగాహన కల్పించారు. వీటితోపాటు ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు వైద్యులు స్వప్నప్రియ వివిధ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఆయా సదస్సుల్లో తహసీల్దార్ ప్రకాష్‌బాబు, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ శివశంకర్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఇతర రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార ్యదర్శులు, మండలస్థాయి అధికారులు, వైద్య సిబ ్బంది, డోన్ లీగల్ సర్వీస్ కమిటీ క్లర్క్ కళ్యాణి, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజులకు ప్రణాలికలు తయారు చేసి జిల్లా అబివృద్దికి సహకరించండి



**నంద్యాల, అగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి** జిల్లాలోని రైతాంగం 75శాతము వ్యవసాయంపై అదారపడి జీవిస్తున్నారిన వ్యవసాయ రంగాన్ని మరింత విస్తరించేందుకు వ్యవసాయ వ్యవసాయ అనుబంద రంగాల అదికారులు తీవ్ర కృషి చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదేశించారు.కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో 100రోజుల ప్రణాళికలో బాగంగా వ్యవసాయం ఉద్యానం ఇరిగేషన్‌పరిశ్రమలు అటవీ మైనింగ్ నీటి వనరుల మౌళిక సదుపాయాలు పెట్టుబడులు ఎనర్జీ పశుసంర్దకం మత్స్యవాఖ, తదితర అంశాలపై అదికారులతో సుదీర్గ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్ల సదస్సులో 100రోజుల ప్రణాళికలో బాగంగా చేపటాల్సి న అంశాలపై దిశా నిర్దేశము చేశారని ఈమేరకు జిల్లాలో ప్రాదాన్యత రంగాలకు సంబందించి అన్ని శాఖలు వంద రోజుల్లో చేపటా ్ల్సిన పనులపై నివేదికలు ఇవ్వాలనే సంబందిత అదికారులను అదేశించారవ్యవసాయ రంగానికి పంబందించి 2.3 లక్షలు హెక్టార్లలో మాత్రమే రైతులు సాగు చేసుకుంటున్నారని పంట విత్తు విస్తీర్ణాన్ని 3 లక్షలు హెక్టార్లకు పెంచేందుకు లక్షా ్యన్ని నిర్దేశించకుని సాదించేందుకు కృషి చేయాలన్నారు. కొంత మంది రైతులు ఒక పంటకే పరమితమవుతున్నారని రెండు మూడు పంటలు వేసుకునేలా ప్రోత్స హించాలన్నారు. రైతులు ప్రోటీన్లతో కూడిన వరి నాట్లను సాగు చేసేలా చర్యలు తీసుకోనేలా చేయాలని కలెక్టరు చెప్పారు. రైతు వేసిన ప్రతి పంటను ఈక్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అదునాతన వ్యవసాయ పద్దతులు వినియోగించి రైతులకు ఖర్చులు తగ్గిస్తూ ఉత్పాదకత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలఎకరాల్లో సాంద్రదాయ సేంద్రీయ వ్యవసాయ పద్దతులను పెంపొందిం చేందుకు కృషి చేయాలన్నారు.వ్యవసాయ ఉత్పత్తులకు అవసమయ్యే ఇన్పుట్లను సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణంలోఉన్నసాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లో మరమ ్మత్తుకు అవసరమయ్యే వాటికి ప్రతాపాదనలు సిద్దం చేసి ఇవ్వాలన్నారు. జిల్లాకు కేటాయించిన 27వేల సిసిఅర్సి కార్డులు విఅర్ఓ నుండి ప్రతి రైతుచేతికి వెల్లడంతో పాటు పంట రుణాలు కూడా త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సహాకర అబివృద్ధికి కమిటి సమావేషానికి సంబందించి ఫైల సర్క్యులేట చేయాలన్నారు ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘాలకు కంప్యుట్రైజేషన్ చేసి సామర్ద్యాన్ని పెంచడముతో పాటు నాబార్డు సహకారముతో రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న ప్రాధమిక వ్యవసాయ సంఘాల గోడౌన్ ను త్వరితగతిన పూర్తి చేసి సంబందిత సహకార సంఘాలకు అప్పగించాల న్నారు. పశువైద్య సంచార వాహనాలను రైతుల ముంగిటకు తీసుకుని వెల్లి పశువైద్య చికిత్సలు అందించే కార్యక్రమానికి ముమ్మరంగా చేపట్టాల న్నారు. పశుసంపదకు క్రమం తప్పకుండా రోగ నిరోదక టీకాలు వేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో సశుగ్రాస విత్తనాలను వేసి పంట ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉన్న నేపద్యంలో నివార నకు చర్యలు చేపట్టాలన్నారు. 2500 హెక్టార్లలో బిందు తుంపరల సేద్యానికి సంబందించి పరికరాలుపంపినీకి చర్యలు తీసుకోవాలని అశాఖ అదికారులకు చెప్పారు. ఎరువులు క్రిమిసంహారిక మందులను కూడా డ్రిప్ పరికరాలు ద్వారా వేసే ప్రక్రియను రైతుల్లో అవగామణ కలిగించాల న్నారు. బిందు తుంపర్ల పేద్య నిర్వహణపై రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు వంద రోజుల ప్రణాళికలో బాగంగా చేపట్టాలన్నారు. పండ్ల తోటల పెంపకములో బాంగా మహానంది సుగంద అరటికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకుకృషి చేయాలన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పండ్ల ఉత్పత్తి అరటి ఫాదరు తయారు చేయ డముతో పాటు మార్కెటింగ్‌కు అవసరమయ్యే ప్రణాలికలు సిద్దం చేయాలన్నారు. అయిల్ ఫామ్ సాగును పెంచడముతో పాటు జిల్లాలో కేంద్రంలో నర్సిరీ ప్లాంటును ఏర్పాటు చేయాలన్నారు. పాణ్యంలో ఉన్న ప్రవేటు నర్సీరీ యాజమానులతో అదునిక పద్దతుల ద్వారా మమిడి మొక్కలను అంటుకట్టే కర్యాక్రమంపై శిక్షణ ఇచ్చేయిందకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఉన్న ఐదు రిజర్వాయర్లు 124 ట్యాంకులలో చేపట ఉత్పత్తికి చర్యకలు తీసుకోవాలన్నారు.కాల్ రొయ్య, కొర్రమీను మైనర్ ఇరిగేషన్ చెరువులల్లో ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు చేపల మార్కెట్ నిర్మాణానికి కూడ చర్యలు తీసుకో వాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమ ంలో బాంగా మొక్కల పెంపకము పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. జిల్లా అదికారులందరినీ అటవీ ప్రాంతంలో అహ్లాదకరమైన ప్రదేవానికి తీసుకెల్లి వనమహోత్సవ భోజన ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు అటవీ ప్రాంతంలో ట్రెంచ్‌లు త్రవ్వేందుకు ఉపాది హామీ పథకాన్ని అనుసందానము చేయాలన్నారు. నంద్యాల పట్టణంలోని నగర వనాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఫారెస్టు అదికారులను అదేశించారు.శ్రీశైలం జలాశయం వెనుక జలాలలను సమర్వవంతముగా వినియోగిం చుకుని అన్ని రిజర్వాయమర్లు సాగు నీటి చెరువులను ని ంపుకునేలా చర్యకలు తీసుకోవాల న్నారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు అవసరమైన ప్రతిపాదనులు ఇవ్వాలన్నారు.

## ప్రభుత్వ అనుమతితో వెంచర్లు వేయాలి

: అక్రమంగా వేసిన వాటిపై ప్రత్యేక దృష్టి - కూడా వైస్‌చైర్మన్



**ఎమ్మిగనూరు,ఆగష్టు08ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణం, గ్రామాల్లలో అనుమతులు లేని వెంచర్లలో విక్రయాలు ప్రజలు జరపరాదని వాటికి ఎలాంటి అనుమతులు ఉండవని అనుమతి పోందిన వాటిలో ప్రజలు కోనుగోలు చేసుకోవాలని కూడా వైస్‌చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు పట్టణ సమీపంలోని గుడెకల్ రోడ్డులో వెలసిన అక్రమ లే అవుట్‌ను కర్నూలు డవలంప్‌మెంట్ కూడా అధికారి కూడా వైస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి విస్తుత్ర దాడులు నిర్వహించారు. రాష్ట్ర అధికారుల అదేశాల మేరకు ఎమ్మిగనూరు వేసిన అక్రమ లే అవుట్‌లను పరిశీలించడం జరిగిందని వాటిలో ముఖ్యంగా గుడెకల్‌లో వేసిన లే అవుట్‌లను చూశామని వాటిలో ప్రభుత్వనికి ఓపన్ స్థలంలో 10 శాతం వదలలని పంచాయతి అయితే పంచాయతి పరిదిలో వదలలని మునిసిపాలిటి పరిధిలో అయితే మునిసిపాలిటికి ఏర్పటుచేస్తే పరిమిషన్ ఇవ్వడం జరుగుతుందని అందులో ఇచ్చిన వాటిలో పార్కు, డ్రైయినేజీ,తదితర అంశాలపైనా ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోని వారు అమ్మకాలు నిర్వహించుకోవాల న్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 53 మండల్ల నందు వ్యాపారులు కూడా అనుమతులు తీసుకోని లే అవుట్‌లు ద్వారా చట్టబద్దతతో విక్రయాలు జరిపాలన్నారు. ఎమ్మిగనూరు పట్టణం, గ్రామాల్లో కూడా అక్రమంగా వెంచర్లు వేసి ప్రభుత్వనికి రావాలసిన అదాయనికి గండి కోడుతున్నారుని అలగే గత సంవత్సరం నుండి తమ దృష్టికి 60 వరకు వచ్చాయన్నారు. డవలంప్‌మెంట్ పేరుతో కోన్ని కన్‌స్ట్రషన్స్‌లు కడుతున్నారని కోంతమంది బాదితులు కూడా వస్తున్నారని వాటిని కూడా త్వరలో వాటిపైకూడా దాడులు చేస్తమని అన్నారు. ప్రభుత్వ అనుమతులు పోందకుండా అక్రమ వెంచర్ల వేసిన వారి వివరాలు మా దృష్టికి తీసుకోని వస్తే వాటిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## తిరుమలేశ్వరుడిని దర్శించుకున్న యంయల్ఏ భూమా అఖిలప్రియ

: చంద్రబాబునాయుడు పాలన అందరికి మంచి జరుతుంది



**నంద్యాల, అగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల జిల్లా అళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గురువారము వెంకటేశ్వర సా ్వమిని దర్శించుకున్నారు. ఈ సందర్భముగా అమె మాట్లాడుతూ స్వామిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుంది,. ఎన్నికల ముగిసిన పిదప ఇదిమాడు మార్లు వచ్చామన్నారు. రాష్ట్రంలో చ ంద్రబాబునాయుడు పాలనలో ప్రజలందరు సుబీక్షంగా ఉంటారని అలాగే వర్షాలు కూడ రైతులు అశించిన స్థాయిలో పడుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నిలబెట్టు కుంటామని చెప్పారు. వైసిపి నాయకులు ఏవో కట్టుకధలు చెబుతున్నారు. ఈ నెల 15వ తేదిన మూడు సూపరు సిక్సు పథకాలకు అంకురార్పణ జరుగుతుందని చెప్పారు.

## నేడు సీతారామపురంకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాక

**నంద్యాల, అగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర మాజీ ముఖ ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారము మద్యహ్నాము 12.30నిమిషాలకు సీతారామపురముకు రానున్నారు. మహానంది మండలంలోని సీతారామపురం గ్రామంలో వైసిపి మద్దత ుదారుడైన పసుపులేటి సుబ్బరాయుడును ప్రత్యుర్థులు అధిదారునంగా హత్య చేశారు. ఈ కుటుంబాని పరామర్శించడానికి జగన్ నేడు సీతారామపురంకు రానున్నారు. అయన తాడేపల్లె నుండి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్‌కు శుక్రవారము ఉదయం 9.30నిమిషాలకు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గం దా ్వరా నంద్యాలకు బయలుదేరుతారు. ఓర్వకల్ ఎయిర్పోర్ట్ , నుండి పాన్యం, వెంకటేశ్వరపురము చాపిరేవుల,అయ్యలూరు మెట్ట మీదుగా 11గంటలకు మహానంది మండలం సీతారామపురము గ్రామానికి చేరుకుంటారు. అక్కడ మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చుతారు.

## శ్రీశైలం భ్రమరాంబిక,మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక, మల్లికార్జునస్వాముల వారిని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ముందుగా బీసీ రాజారెడ్డి ఆలయం వద్దకు చేరుకుని దర్శనానికి సాంప్రదాయబద్దమైన దుస్తులను ధరించి శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రైతులకు మంచి పంటలు పండి సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. బీసీ రాజారెడ్డి వెంట శేషారెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్, శ్రీను తదితరులు ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

**- మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్**




**పగిడ్యాల, ఆగస్టు 8,ప్రభాతవార్త**
పగిడ్యాల మండలంలో గురువారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మండల విద్యాశాఖాధకారి -2, మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలో 4 జెడ్పీపాఠశాలలు, 20 ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలలు (లక్ష్మాపురం ఉర్దు, తెలుగు) కస్తూర్బా పాఠశాల, గురుకుల బాలికల పాఠశాల, ఎపి.మోడల్‌స్కూల్ ఉన్నాయి. అయితే కోరం లేనందున పగిడ్యాల జెడ్పీపాఠశాల, ఏపిమోడల్‌స్కూల్ (పగిడ్యాల) ఉన్నాయి. అయితే ఆంజనేయనగర్ ఎంపిపిఎస్‌లో ఒకే విద్యార్థిని ఉన్నందున ఎన్నికలు నిర్వహించలేదనీ ఎంఈఓ పి.సుభాన్ , ఎంఈఓ -2, మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ఆయా పాఠశాలలకు యాజమాన్యకమిటీలకు ఎన్నికైన చైర్మెన్, వైస్‌చైర్మెన్‌ల వివరాలు. మండలంలోనినెహ్రూనగర్ జెడ్పీపాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా కె.నర్సింహుడు, వైస్ చైర్మెన్‌గా ఎ.లలితమ్మ ఎన్నికయ్యారు. ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల యాజమాన్యకమిటీ చైర్మెన్‌గా పి.అంకన్న, వైస్ చైర్మెన్‌గా ఆర్.ఉషారాణి, ప్రాతకోట జెడ్పీపాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా తిరుమల నాయుడు,వైస్ చైర్మెన్‌గా రత్నమ్మ, కస్తూర్బాపాఠశాల యాజమాన్యకమిటీ చైర్మెన్‌గా కె.చంద్రకళ, వైస్ చైర్మెన్‌గా లిలతమ్మ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల యాజమాన్యకమిటీ చైర్మెన్‌గా సి.ప్రభావతి, వైస్ చైర్మెన్‌గా పి.ఈరమ్మలు ఎన్నికయ్యారు. నెహ్రూనగర్ ఎంపిపిఎస్ చైర్మెన్‌గా సూర్యమాణిక్యరాజు, వైఎస్ చైర్మెన్‌గా పి.లక్ష్మీదేవి,పికె. ప్రాగటూరు ఎంపిపిఎస్ చైర్మెన్‌గా శివనాయుడు, వైస్‌చైర్మెన్‌గా కె.సుజాత, నె హ్రూనగర్ ఎంపిపిఎస్ (ఈస్ట్) చైర్మెన్ సలాంభాష, వైఎస్ చైర్మెన్‌గా జాన్సీరాణి,పి.ముచ్చుమర్రి ఎంపిపిఎస్ చైర్మెన్‌గా బి.పద్మావతి, వైస్ చైర్మెన్‌గా బి.మద్దిలేటి, కె.ముచ్చుమర్రి ఎంపిపిఎస్ చైర్మెన్‌గా సునీత, వైస్ చైర్మెన్‌గా మాసూం, వనములుపాడు ఎంపిపిఎస్ చైర్మెన్‌గా రాజీవ్‌దాసు,వైఎస్ చైర్మెన్‌గా పద్మావతి, కొత్త ఎల్లాల ఎంపిపిఎస్ చైర్మెన్‌గా సరస్వతి, వైస్ చైర్మెన్ స్వాములు ఎన్నికయ్యారు. ప్రాతకోట వెస్టు ఎంపిపిఎస్ చైర్మెన్‌గా హనీఫ్ ,వైస్ చైర్మెన్‌గా వేదావతి, సంకిరేణిపల్లె ఎంపిపిఎస్ చైర్మెన్‌గా మచ్చరాజు, వైస్ చైర్మెన్‌గా కుమ్మరి పావణి, వనములపాడు ఎంపిపిఎస్ చైర్మెన్‌గా పెద్ద మద్దిలేటి, వైస్ చైర్మెన్‌గా మల్లేశ్వరి, యం.గణపురం ఎంపిపిఎస్ చైర్మెన్‌గా మదు, వైస్‌చైర్మెన్‌గా శివలీల, ఎన్.గణపురం చైర్మెన్‌గా సేక్‌జైలాన్, వైస్ చైర్మెన్‌గా దూదేకుల ఖాజా సమ్‌రీన్ ఎన్నికయ్యారు. ప్రాతకోట ఈస్ట్ ఎంపిపిఎస్ చైర్మెన్‌గా బాలశివుడు, వైస్ చైర్మెన్‌గా జయనాతమ్మ, బీరవోలు ఎంపిపిఎస్ చైర్మెన్‌గా యం.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మెన్‌గా రమాదేవి, పగిడ్యాల స్పెషల్ ఎంపిపిఎస్ చైర్మెన్‌గా విజయకుమార్, వైస్ చైర్మెన్‌గా సుజాత, కొత్త పాలమర్రి ఎంపిపిఎస్ చైర్మెన్‌గా లలితమ్మ, వైస్ చైర్మెన్‌గా సురేష్ ఎన్నికయ్యారు. పగిడ్యాల ఎంపిపిఎస్ చైర్మెన్‌గా భాస్కర్, వైస్ చైర్మెన్‌గా రేష్మ, ప్రాతకోట ఈస్ట్ ఎంపియూపి చైర్మెన్ గా ఉశేన్‌భాషా,వైస్ చైర్మెన్ శభాన, ప్రాతకోట స్పెషల్ ఎంపిపిఎస్‌చైర్మెన్‌గా అశోక్, వైస్ చైర్మెన్‌గా కల్పన, లక్ష్మాపురం ఎంపియూపి చైర్మెన్‌గా మద్దమ్మ, వైస్ చైర్మెన్‌గా రహమతుల్లా ఎన్నికయ్యారు. 8పాఠశాలలలో యాజమాన్య, కమిటీలకు అభ్యర్థుల ఎంపికలో పోటీ నెలకొనడంతో ఓటింగ్ అనివార్యమైంది. 18పాఠశాలల యాజమాన్య కమిటీల అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పగిడ్యాల మండలంలోని పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన మండల అభివృద్ధి అధికారి కవిరాజు, తహశీల్దార్ శివరాముడు,ఎస్ఐ గంగయ్య, పిఎస్‌లకు, సచివాలయ సిబ్బందికి ప్రతి ఒక్కరికి మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్, మండల విద్యాశాఖాధికారి -2, మురళీమోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బాద్యతలు చేపట్టిన సిఐ హనుమంత నాయక్



**కోవెలకుంట్ల, ఆగస్టు 8,ప్రభాతవార్త**
సర్కిల్ ఇంస్పెక్టరుగా హనుమంత నాయక్ భాద్యతలు చేపట్టారు. కోవెలకుంట్ల సరి ్కల్ ఇంస్పెక్టరుగా హనుమంత నాయక్‌ను నియిమించడము అయన గురువారము ఉదయం సిఐ జయచంద్ర నుండి బాద్యతలు తీసుకున్నారు. ఇక ్కడ పని చేస్తున్న సిఐని ఇతర ప్రాంతానికి బదలీ చేశారు. ఈసందర్బముగా సిఐ నాయక మాట్లాడుతూ అసాంఘిక కార్యకాలాపాలపై ఉక్కు పాదము మోపుతామని చెప్పారు.ఒక్క పోన్ కాల్ చేస్తే అరగంటలో అక్కడ ఉంటామని చెప్పారు.

## హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ




**పాములపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్తః**
రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని ఫుడ్‌సేఫ్టి అధికారులు వెంకటరాముడు, కాసింవలి తెలిపారు. గురువారం స్థానిక కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాన్ని వారు అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పరిసర ప్రాంతాలను పరిశీలించి వంటగదిని, వంటలతయారికి ఉపయోగించే నిత్యావసర సరుకులను, కోడిగుడ్లు, కూరగాయలు, ముడిసరుకు ఎలా తీసుకోవాలో వివరించారు. ప్రభుత్వం పంపిణి చేసే బియ్యం పోర్టిఫైడ్ అని నీటిలో తెలుతాయని అంతమాత్రం ప్లాస్టిక్ బియ్యం కాదని పిల్లలకు బలవర్ధకమైందని వివరించారు. పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటేనే చదువుకోగలరని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని సూచించారు. వారి వెంట కస్తూరిభాగాంధీ విద్యాలయం ఎస్ ఓ రాజ్యలక్ష్మీ ఉన్నారు.

## ఆర్‌డిటి సేవలు అమూల్యమైనవి

**- మంత్రాలయం సిడిపిఓ నాగమణి**



**సూగూరు(మంత్రాలయం), ఆగస్టు 8,ప్రభాతవార్త:** సమాజానికి ఆర్‌డిటి(రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) చేస్తున్న సేవలు అమూల్యమైనవని సిడిపిఓ నాగమణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఆర్‌డిటి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మంచిన అంగన్‌వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ సుమారు రూ.10 లక్షలతో ఈ కేంద్రాన్ని నిర్మంచినట్లు తెలిపారు. సమాజంలోపి నిరుపేదలకు సేవలు అందించడంలో ఆర్‌డిటి సంస్థ ఎల్లప్పుడూ ము ందుంటుందన్నారు. తల్లిపాల వారోత ్సవాల్లో భాగంగా అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి ఏరియా కో-ఆర్డినేటర్ కృష్ణయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్‌లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మిభాయి, ప్రమీలమ్మ అంగన్‌వాడి టీచర్‌లు ద్రాక్షాయణి, నరసమ్మ, జయలక్ష్మి, రాధమ్మ ఆయాలు సరోజమ్మ, మేరి, గొల్లలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**నాగూరు(మంత్రాలయం), ఆగస్టు 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు క్రాస్‌వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు రచ్చుమర్రి గ్రామానికి కడతట్ల ఉరుకుంద స్కూటంపై కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యక్తివద్దనుండి 288 టెట్రా పాకెట్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. స్కూటర్‌ను సీజ్ చేశామన్నారు. ఉరుకుందును రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు. వీరివెంట ఎస్ఐ సత్యనారాయణ, డిటిఎఫ్ సిఐ నరా ్సనాయుడు హెడ్ కానిస్టేబుల్ ్స రబ్బానీ, గోపాల్, కానిస్టేబుల్ ్స భరత్, నరసింహారెడ్డి, రాధమ్మ, లక్ష్మణ్ణ కరుణాకర్, షేక్షావలి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా విద్యా కమిటి ఎన్నికలు



**గూడూరు,ఆగష్టు 8, ప్రభాతవార్త ః** గూడూరు మండలంలో గురువారం నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో ఉన్న 33 పాఠశాలలు కాగా ఇందులో 23 ప్రాథమిక పాఠశాలలు,2 ప్రాథమికోన్నత పాఠశాలలు,8 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నేడు జరిగిన ఎన్నికల్లో 32 పాఠశాలలకు ఎన్నికలు జరిగాయి. ఇంకా ఒక పాఠశాలకు మాత్రమే ఎన్నిక జరగాల్సి ఉంది. పొన్నకల్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో కోరం లేక ఎన్నికలను వాయిదా వేశామని మండల విద్యాధికారి సునీలమ్మ తెలిపారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరిచుకొని విద్యార్థులకు అవగాహన



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 8, ప్రభాతవార్తః** నగరంలోని వీకర్‌సెక్షన్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న విఫ్స్ కార్యక్రమాన్ని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారిని హేమలత తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20న జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత ్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ అపరిశుభ్రతతోనే అనేక పరుగులు పొట్టలోకి చేరుతాయన్నారు. పిల్లలు తినే ఆహారం లోపల ఈపురుగులు దర్జాగా తిరుగుతుంటాయి. నులిపురుగులు, ఇతర పురుగులు మన పొట్టలో వృద్ధి చెందుతాయి. పిల్లలు మట్టిలో అడుకొని వచ్చి అదేచేతితో తినుబండారాలు తింటుంటారు. పిల్లలే కాదు పెద్దవాళ్లు కూడ అదేపని చేస్తారు. అంతేకాకుండా మలం మీద వాలిన ఈగలు మనం తినే ఆహారపదార్థాల మీద వాలడంతో గుడ్లు ఆహారం మీద ఉండిపోతాయి. మంచినీటి పైపులైన్లలో డ్రైనేజీ నీళ్ళు కలువడంతో తాగునీరు కలుషితమై శరీరంలోకి చేరుతాయని పెరిగిన గోళ్ళు వాటిలో ఇరుక్కుపోయిన మట్టి వల్ల కూడ పురుగుల గుడ్లు మన పొట్టలోకి వెళ్లి నులిపురుగులు, కొంకిపురుగులు, బందేపురుగులు, కొరడా పాములు, ఏలికా పాములు, దారపు పరుగులు తయారవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు భోజనానికి ముందు మలవిసర్జన తరువాత తప్పనిసరిగా సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం మాలిక్ ఖాన్, సచివాలయ ఆరోగ్యక కార్యకర్త సత్యసులోచన, పాపమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే జీవోలను రద్దు చేయాలి




**- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్**

కర్నూలు రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త ః పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే జీవీలోను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అధ్యక్షులు (పిడిఎస్‌యు) ఎల్.రాజశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు నగరంలోని ఎస్టీయు భవనంలో జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరే ంద్రమోదీ తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం ద్వారా గ్రామీణ స్థాయిలో ప్రాథమిక విద్యకు దూరం కావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయిని విచారం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 84,83,117 జీవోలను తక్షణమే రద్దు చేసి గత ఐదేళ్లలో మూసి వేయబడ్డ 9,500 ప్రాథమిక పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని కోరారు. విద్యా సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని నాశనం చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా విద్యా కోటా కింద ఇచ్చే బడ్జెట్‌లో కోత విధించారన్నారు. నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులను ఆదుకోవాలని, నీట్‌లో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ చేసి ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే గాక నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వాలు మెగా డిఎస్సీ పేరుతో కేవలం 16వేల134 పోస్టులను విడుదల చేస్తే నిరుద్యోగ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. అంతే గాక రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలన్నారు.

13 మందితో నూతన కార్యవర్గం నియామకం ః ఈ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా నూతన జిల్లా కార్యవర్గంను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్.కె జావెద్ భాష,ప్రధాన కార్యదర్శిగా కె.ఆది, ఉపాధ్యక్షులుగా జి.వేణుగోపాల్, సహాయకార్యదర్శిగా సాయిప్రకాష్ తో పాటు సభ్యులుగా మహబుబ్, రాజా, షేక్ ఇంతియాజ్, జగదీష్, జ్ఞానేశ్వర్, 4 కో ఆప్షన్ తో పాటు 13 మందిని కార్యవర్గంను ఏర్పాటు చేశారు.

## మత్తు పదార్థాలకు దగ్గరై తల్లిదండ్రులకు బారం కావద్దు

**- జడ్జిఅబ్దుల్ రహామాన్**




**కోవెలకుంట్ల, అగస్టు 8,ప్రభాతవార్త :** విద్యార్థులు మత్తు పదార్థాలకు మారక ద్రవ్యాలకు దగ్గరై తల్లిదండ్రులకు బారము కాకూడదని కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జ అబ్దుల్ రహెమాన్ అన్నారు. హైకోర్టు అదేశాల మేరకు స్థానిక బొమ్మిడాల ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో న్యాయ విజ్ఞాన సదస్సు జడ్జి అబ్దుల్ రహెమాన్ అద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భగా విద్యార్తులకు ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి డిగ్రీ చదవుకు మంచి గుణపాఠము చెబుతాయని చెప్పారు. ఇంటరులో బైసిక్ చేసుకుని డిగ్రీలో అడుగు పెట్టిన వెంటనే యుక్త వయస్స వస్తుందని చెప్పారు. అందుకు ప్రస్తుతము చాలా చోట్ల విద్యార్థులు చెడువ్యసనాలకు దగ్గర అవుతూ వారి జీవితాలను చిన్నాబిన్నము చేసుకుంటు వారి తల్లిదండ్రుకలు బారముగా మారుతున్నారని చెప్పారు. మీకు మార ద్రవ్యాలు కేవల ం కొద్ది సమయం పాటు అనందము ఇస్తుందని అదే మీరు మంచిగా చదువుకుంటే జీవితలో ఎన్నో సాదించగలుగుతారని చెప్పారు. మారక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తులను ఈ సమాజము కూడా హీనముగా చూస్తుందని చెప్పారు. అందుకు వాటిని దూరముగా ఉండి సమాజములో తలఎత్తుకు గర్వంగా తిరగాలని సూచి ంచారు. ఈకార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, జియల్ నరసింహులు, ఓబులేసు, రమేష్, శ్రీకాంత్, చంద్రుడు, దారశేఖరు, కంబగిరి, ఖాశీంసాహెబ్ కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ప్రశాంతం

**- పాములపాడు హైస్కూల్‌లో ఎన్నికను వాయిదా వేసిన హెచ్ఎం**



**పాములపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్తః**
పాములపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం నిర్వహించిన పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 42 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 41 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నిక పూర్తి అయినట్లు మండల విద్యాధికారి బాలజీనాయక్ తెలిపారు. అయితే మండల కేంద్రమైన పాములపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులచే చేతులెత్తి ఎన్నిక నిర్వహించారు. సయ్యద్ షేక్షావలి అనే వ్యక్తికి ఎన్నికలో అత్యధిక ఓట్లు వచ్చాయని అనంతరం ఎన్నికల డిక్లరేషన్, ఎన్నికల్లో పాల్గొన్న పేరెంట్స్ సంతకాలు చేయకపోవడంతో అధికార ఒత్తిళ్ళతో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం గోపాల్ ఎన్నికను వాయిదా వేసినట్లు ఆరోపనలు వెలువెత్తుతున్నాయి. ఎన్నిక పూర్తి అయిన తరువాత వాయిదా వేయడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఆశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

## పాములపాడు ఎస్ఐ ఆశోక్ బదిలీ

**పాములపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్తః**
పాములపాడు ఎస్ఐగా పనిచేస్తున్న ఆశోక్ వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు గురువారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. పాములపాడు పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా ఇంకా ఏవరిని నియమించలేదు. పాములపాడు మండలంలో దాదాపు రెండేళ్ళకు పైగా సమర్ధవంతంగా ఎస్ఐ ఆశోక్ విధులు నిర్వహించారు. ఎస్ఐల బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు ఆయన బదిలీపై వెళ్లారు.

## పాఠశాలల్లో రాజకీయ సందడి

**-విద్యా కమిటీల ఎన్నిక ప్రశాతం**



**జూపాడుబంగ్లా, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం రాజీయ సందడి వాతావరణం నెలకొంది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యాకమిటీల ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విద్యాకమిటీల ఎన్నికలతో పాఠశాల వేదికగా రాజకీయ కోలహాలం కన్పించింది. విద్యాకమిటీలల్లో ఇప్పటి వరకు వైకాపాకు చెందిన వారే ఉన్నారు. ఈ నేపఽజ ్యంలో వచ్చిన తొలి విద్యాకమిటీ ఎన్నికల్లో తమ వారే ప్రాతినిధ్యం వహించే విధంగా టిడిపి నాయకులు ద ృష్టి పెట్టి సఫలీక ృతులైయ్యారు. మండలంలోని 38 పాఠశాలలో విద్యాకమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఇటు రాజకీయ పార్టీల నాయకులు,అటు అధికారులు హర్షం వ్యక్తం చేశారు. జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చైర్మెన్‌గా ఇస్మాయిల్, వైస్ చైర్మెన్‌గా రాధమ్మ, పారుమంచాల జెడ్పీహెచ్ఎస్‌లో చైర్మెన్‌గా కరిముల్లా, వైస్ చైర్మెన్‌గా భారతిలు ఎన్నికైయారు. అదే విధంగా తరిగోపులలోని జడ్పీహెచ్ఎస్‌లో చైర్మెన్‌గా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మెన్‌గా లక్ష్మీదేవి, కనకయ్యకొట్టాల్లోని జెడ్పీహెచ్ఎస్‌లో చైర్మెన్‌గా నూర్ అహ్మద్, వైస్ చైర్మెన్‌గా విజయ కుమారిలు, ఆదర్శ పాఠశాల్లో చైర్మెన్‌గా వెంకటేశ్వర్ల యాదవ్, వైస్ చైర్మెన్‌గా మోక్షేశ్వరి, గురుకుల పాఠశాలలో చైర్మెన్‌గా తిరుపతన్న, వైస్ చైర్మెన్‌గా జయంతి, కస్తూరీ బా బాలికల పాఠశాలలో చైర్మెన్‌గా రమాదేవి, వైఎస్ చైర్మెన్‌గా వెంకటస్వామిలు ఎన్నికైనట్లు ఆయా పాఠశాల ప్రదానోపాధ్యాయులు తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా జరిగిన విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు



**నందికొట్కూరు,ఆగష్టు 8,ప్రభాతవార్త:** సర్పంచ్ ఎన్నికలను తలపించేలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. భారీ పోలీసు భంధోబస్తు 2024-25 సంవత్సరానికి సంభదించి విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. మండలంలో మొత్తం 56 ప్రభుత్వ పాఠశాలలుండగా అందులో ప్రాథమిక పాఠశాలలు 42, ప్రాథమికొన్నత పాఠశాలలు 3, ఉన్నత పాఠశాలలు 11 వీటికి గురువారం చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో ప్రాదమిక పాఠశాలలలో 25, ప్రాథమికోన్నత పాఠశాలలలో 3, ఉన్నత పాఠశాలలలో 3 కమిటీ చైర్మన్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఓటింగ్ ద్వారా ప్రాథమిక పాఠశాలలలో 17, ఉన్నత పాఠశాలలో 5 మంది చైర్మను, వైస్ చైర్మన్లు ఎన్నికయ్యారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు.

## మిలటరీ కాలనీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ ఎన్నిక



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 8, ప్రభాతవార్తః** కర్నూలు మండలంలోని మిలటరీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యాకమిటీ చైర్మన్ ఎన్నిక గురువారం స్కూల్ హెచ్ఎం రాజేశ్వరీ అధ్వర్యంలో నిర్వహించారు. చైర్మన్‌గా ఎం రామాంజనేయులు, వైస్ చైర్మన్‌గా పి కుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరీ తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్, వైస్ చైర్మన్‌లు మట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసంరదర్భంగా వారు మాట్లాడుతూ మిలటరీ కాలనీ హైస్కూల్ అంటేనే జిల్లా వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. గతంలో రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న సిపాయిలకు ప్రభుత్వం ఈగ్రామాన్ని నిర్మించిందన్నారు. ఈస్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్నవారు ఎక్కువగా సిపాయిల కుటుంబాలకు చెందిన వారు, రైతు కుటుంబానికి చెందిన పిల్లలు, అభయగిరి క్రైస్తవ మిషనరీలో వసతి పొందుతూ తల్లిదండ్రులను కోల్పోయిన వారు విద్యను అభ్యసిస్తున్నారని వారి భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. విద్యాకమిటీ ద్వారా స్కూల్‌కు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, వేమన్న గౌడ్, పి అభిలాష్, రాయప్ప, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ, హైస్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ మందాడి వాణి ఆధ్వర్యంలో మూడు పదవులు కైవశం



**నందికొట్కూరు,ఆగష్టు 8, ప్రభాతవార్త:**
పట్టణంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదేశాల మేరకు గురువారం జరిగిన విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికల్లో ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో 26వ వార్డు కౌన్సిలర్ మందాడి వాణి సి.యస్.ఐ. ఉన్నత పాఠశాల, హౌసింగ్‌బోర్డు కాలనీ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడానికి ఆమె తీవ్రంగా కృషి చేయడంతో చైర్మన్లు హర్షం వ్యక్తం చేశారు.

# సీమ సాగు నీటి కోసం కేంద్ర చీకటి జివో రద్దు చేయించండి

**: సీమలో కరువు, వలసలను నివారించండి**



**నంద్యాల, అగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి**

రాయలసీమకు అన్యాయం చేస్తున్న గతంలో కేంద్రము ఇచ్చిన జివోను రద్దుకు కృషి సీమ సాగునీటి కోసం పట్టుపట్టి సీమలో కరువు ,వలసలను నివారించాలని సాగు నీటి పరిరక్షణ సమితి అద్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి మంత్రులు నిమ్మలరామనాయుడు, బసి జనార్ధనరెడ్డి యన్యండి ఫరూక్‌లను కోరారు.గురువారము ఉదయము సచివాలయంలో మగ్గురు మం త్రులను కలిసి వినతిప త్రము అందించారు.ఈసందర్భముగా అయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం సీమ సాగు అవసరాలను లెక్క చెయకుండా చీకటి జివోను ఇచ్చింది.దానిని రద్దుకు కృషి చేసి సీమ లకరువు, వలసలను నివారించి రైతులకు సాగు తాగు నీటికి శ్రమించాలన్నారు.నీటి హక్కులను వినియోగించుకోవడానాకి కావల్సి న రిజర్వాయర్ల నిర్మానాలను చేపట్టాలన్నారు. సీమలో కరువు విలయతాండవము చేస్తుందని దానిని నివారించడానికి కృషి చేయాలన్నారు. ఎపి రాష్ట్రంలో నీటిఒ హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం అక్టోబరు 6 23న తీసుకువచ్చిన చీకటి జివో అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టాలని జమ్మలమడుగు యంయల్ఎ అదినారాయణరెడ్డితో కలిసి రాయలసీమ సాగు నీటి సాదన సమితి అద్యక్షులు బొజ్జ జలవనరుల శాఖ, మంత్రి నిమ్మలరామనాయుడుని, న్యాయశాఖ మంత్రి ఫరూక్, రోడ్డుభవనాల శాఖ మంత్రి బిసిని కలిపి వినతి పత్రము అందించి కోరారు. ఎన్డీఎ ప్రభుత్వంలో వర్షాకాలం ప్రారంభమైన తొలి మాసాల్లోనే కృష్ణ నదిలో వరదలతో శ్రీశైలం రిజర్వామరు నాగార్జునసాగరు పులిచింతల ప్రకాశం బ్యారేజి నిండటముతో రైంతాంగంలో అనందము నెలకొంవదని బొజ్జా తెలిపారు. కృష్ణానది వరదలతో పరవల్లు తొక్కుతున్న నేపద్యంలో కూడాఈ నీటిని రాయలసీమ లో ఉన ప్రాజెక్టులకు మల్లించడములో అలనేక అవాంతరాలు ఉన్న విషయాన్ని ప్రాజెక్టుల వారిగా మంత్రులకు వివరించారు.హంద్రీవా, గాలేరు నగరి, బ్రహ్మాసాగరు ద్వారా తెలుగు గంగకు నీటి తరలింపులలో వున్న సమస్యలు గత ఏడు సంవత్స రాలగా మరమ్మత్తులకు నోచుకోక నపిరుపయోగముంగా వున్న అలగనూరు రిజర్వాయరు కుంగిన రివిట్మెంట్‌తొ గోరుకల్లు రిజర్వాయరు మరమ్మత్తులక్షలాది ప్రజల దాహోర్తిని తీర్చే గుండ్రేవుల రిజర్వాయరు నిర్మాణాలపై మంత్రులకు వివరించారు.దీని కోసం మరమ్మత్తులకు తక్షణమే నిదులుకేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి పండుగ వేడుకలు



**బనగానపల్లె, ఆగస్టు8, ప్రభాతవార్త:** పవిత్ర శ్రావణమాసంలో రోజుకో విశిష్టత ఉంది. అందులో భాగంగానే గురువారం నాగులచవితి సందర్భంగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే మహిళలు ఆయా ఆలయాలకు వెళ్లి నాగుల విగ్రహాలకు, నాగుల పుట్టల వద్ద పాలు పోసేందుకు బారులు తీరారు. శ్రావణమాసంలో వచ్చే నాగులచవితి, పంచమిలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నాగులచవితి రోజు ఉపవాసం ఉండి నాగులకు ఇష్టమైన పేలాలు, పాలు, నైవేద్యం, పండ్లు వంటివి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. మరుసటి రోజు పంచమి రోజు నాగులకు పాలుపోసి తమను చల్లగా చూడమని నాగులను భక్తులు కోరుకుంటారు. నాగుల పంచమి రోజు కొత్తగా పెళ్లి అయిన దంపతులతో నాగులకు పాలుపోసి పూజిస్తారు. దీంతో నాగదేవత ఆశీస్సులు వారికి కలుగుతాయని నమ్మకం. బనగానపల్లె పట్టణం, మండలంలోని తదితర ఆలయాల్లో ఉన్న నాగదేవత విగ్రహాలకు, నాగుల పుట్టలకు భక్తులు పాలుపోసి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంతానం లేనివారు భక్తిశ్రద్ధలతో నాగులను పూజించడంతో నాగదేవత అనుగ్రహం లభించి సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవాలయాల్లో మహిళల సందడి నెలకొంది. శివాలయాల్లో నాగులకు అభిషేకం చేసేందుకు జంటలు పోటెత్తారు. మొత్తానికి భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బిజేపి పార్టి మహిళా ఉపాద్యాక్షురాలు మృతి

**- అబిరుచి మధు సంతాపం**



**నంద్యాల, అగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి**

బారతీయ జనతా పార్టి మహిళ ఉపాద్యాక్షురాలు కాల్వ పద్మ గురువారము మృతి చెందారు.విషయం తెలిపిన వెంటనే విజయవాడలో ఉన్న పార్ల నంద్యాల పార్లమెంటు కోఅర్డినేటరు అబిరుచి మధు హుటా హుటిన నంద్యాలకు చేరుకుని మృత దేహముపై పార్టి జెండాను కప్పి నివాల్లు అరి ్పంచి సంతాపము ప్రకటించారు. అనంతరము అ కుటుంబానికి అండగా ఉంటామని దౌర్యము చెప్పారు. అలాగే పార్టి ఎల్లవేళ్లల పద్మ కుటుంబానికి సపోర్టుగా నిలుస్తుందని చెప్పారు. ఈయన వెంట పార్టి నాయకులు కశెట్టి చంద్రశేఖరు, రామకృష్ణారెడ్డి, ఎర్రమలబాలముని, ,స్వాతి, గాండ్ల ఈశ్వర్,అరుణ, నివాల్లు అర్పించాని వారి ఉన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తాం



**- తహసీల్దార్ ఎస్.ప్రకాష్‌బాబు**

**బేతంచెర్ల, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో నెలకొన్న భూసంబంధిత, ఇతర రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ ఎస్.ప్రకాష్‌బాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తహసీల్దార్ల బదిలీల్లో భాగంగా గురువారం బేతంచెర్ల తహసీల్దార్‌గా ఎస్.ప్రకాష్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఆయనకు రెవెన్యూ సిబ్బందితోపాటు వీఆర్ఏల సంఘం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలుల ప్రతినిధులు పూలమాలలువేసి అభినందనలు తెలియజేస్తూ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన వర్షమాపక కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఆయనతోపాటు డిప్యూటీ తహసీల్దార్ మధు, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఆటో,ద్వీచక్ర వాహనం డీ ఎఎస్ఐకి త్రీవగాయాలు



**ఎమ్మిగనూరు,ఆగస్టు8,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని మాసుమాన్ దొడ్డి గ్రామా సమీపంలో ఆటో,ద్విచక్ర వాహనం డికోని రూరుల్ ఎఎస్ఐ బాలు నాయక్‌కు కాలు విరిగి తీవ్రగాయలు అయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివర్లోకి వెళ్లితే కందనాతి గ్రామాంలో పాఠశాల నందు విద్య కమిటి ఎన్నికల విధులకు వెళ్తున్న రూరల్ ఎఎస్ఐ బాలు నాయక్, కానిస్టేబుల్ సర్వేశ్వర్ రెడ్డిల ద్వీచక్ర వాహనం,ఆటో డీకోన్నడంతో తీవ్రగాయలతో ఎఎస్ఐను వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిచంగా ఎఎస్ఐ కాలు వీరిగిపోవడంతో మెరుగైనా వైద్యం కోరకు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈసంఘటనలో జరిగిన పరిసిరాలను రూరుల్ పోలిసులు పరిశీలించి కేసునమోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నారు.

# పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవు-కర్నూలు డిపిఓ నాగరాజనాయుడు

**- వెల్దుర్తి,నర్సాపురం గ్రామపంచాయతీల సందర్శన..**
**- సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తమై ప్రజలకు అవగాహన కల్పించాలి**



**వెల్దుర్తి,ఆగస్టు8,ప్రభాతవార్త**

పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కర్నూలు డిపిఓ నాగరాజనాయుడు అన్నారు. మండలంలోని వెల్దుర్తి,నర్సాపురం గ్రామపంచాయతీలను గురువారం ఆయన ఇఓఆర్డీ నరసింహులు,ఇఓలు నాగేశ్వరరావు,రహమత్‌బాషలతో కలిసి పరిశీలించారు. సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులు చూశారు. సచివాలయం సిబ్బందితో సమావేశమై ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు.నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదన్నారు.ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని డంపింగ్‌యార్డ్‌లను,రైతుసేవాకేంద్రాలను సైత ం పరిశీలించి,రైతులతో మాట్లాడారు.సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తడిచెత్త-పొడిచెత్తపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డిపిఓ నాగరాజనాయుడు, ఇఓఆర్డీ నరసింహులు,నర్సాపురం గ్రామ సర్పంచ్ శీల ఈరమ్మ,వెల్దుర్తి,నర్సాపురం ఇఓలు నాగేశ్వరరావు, రహమత్‌బాష,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలి : వ్యవసాయాధికారి



**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబందించి పంటలు వేసుకున్న రైతులు తమ పంటలకు సంబందించి ఈ-పంటను నమోదు చేసుకోవాలనిమండల వ్యవసాయాధికారి రాజు తెలిపారు..గురువారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి రాజుఅధ్యక్షతన రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని, ఇందుకు రైతు సేవా కేంద్రంలోని సిబ్బంది సహకరించాలన్నారు.. ఈ-పంట నమోదు చేసుకోవడం ద్వారా సున్నావడ్డీ పంటరుణాలు, పంటలపై బీమా, ఎంఎస్‌పి మద్దతు ధరకు వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం, ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు నష్టపోతే నష్టపరిహారం లాంటివి ప్రభుత్వం నుండి అందే అవకాశం ఉందన్నారు..అలాగే ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలకు ఈ-పంట నమోదు ప్రామాణికంగా ఉంటుందని తెలిపారు.. కాగా ఈ-పంట నమోదుకు సంబందించి ప్రతి రైతు పొలం పాస్‌బుక్ జిరాక్సు లేదా 1బి అడంగల్ జిరాక్సు, ఆధార్‌కార్డు జిరాక్సు, బ్యాంకు ఖాతా జిరాక్సు, పంట నమోదు దరఖాస్తు ఫారం తీసుకుని వారి వారి పరిధిలో ఉంటున్న రైతు సేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి ఈ-పంట నమోదు చేసుకోవాలని కోరారు..

## స్కూటర్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తికి గాయాలు

**మాధవరం(మంత్రాలయం), ఆగస్టు 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధ వరం గ్రామంలో ఓలారీ స్కూటర్‌ను ఢీకొన్న సంఘ టనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు గ్రామానికి చెందిన జాన్ అనేవ్యక్తి స్కూటర్‌పై కర్ణాటక ప్రాంతానికి



వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ స్కూటర్‌ను ఢీకొంది.ఈ సంఘటనలో జాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి.మెరుగైన వైద్యం నిమిత్తం జాన్‌ను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వ్యక్తి కోమాలో ఉన్నట్లు తెలిసింది.

## రహదారి నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**వెలుగోడు, ఆగష్టు 8, ప్రభాతవార్త:** వాహనచోదకులు రహదారి నియమాలు తప్పనిసరిగా పాటించాలని వెలుగోడు ఎస్ఐ భూపాలుడు అన్నారు. గురువారం పట్టణంలోని వేంపెంటకు చెందిన రహదారి వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెంట్ ధరించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడపరాదని నడిపినచో జరిమాన విధించబడునని పేర్కొన్నారు. అంతేకాకుండా మలుపుల వద్ద నెమ్మదిగా వాహనాలు నడపాలన్నారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై సీఎం నిర్ణయం హర్షం: కదిరికోట ఆదెన్న..



**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్‌లలో ఏబిసిడీ వర్గీకరణను సమర్తిస్తూ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చినతీర్పును స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ యువనాయకులు కదిరికోట ఆదెన్న అన్నారు..సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు సంబందించిన తీర్పును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అన్ని జిల్లాలల్లో జిల్లా యూనిట్‌గా పరిగణించి వర్గీకరణ చేపట్టాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగినటీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు..ముఖ్యంగా గతంలో చంద్రబాబునాయుడు తీసుకువచ్చిన ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ చట్టాన్ని నేడు సుప్రీం కోర్టు సమర్థించిందన్నారు..ఎస్సీ వర్గీకరణ-దళితులకు సమాదరణఅనే సూత్ర బద్దంగా టీడీపీ నాటి నుండి వ్యవహరించిందని గుర్తు చేసారు.. సామాజిక న్యాయం తెదేపాతోనే సాధ్యమన్నారు..ఎస్సీలోని 59 ఉపకులాలలో రిజర్వేషన్ల ఫలాలు జనాభా దామాషా ప్రకారం పంపిణీ జరగాలన్నదే చంద్రబాబు నాయుడి ఆలోచన విధానమని అన్నారు..

## కౌన్సిలర్ మందాడి వాణి ఆధ్వర్యంలో మూడు పదవులు కైవశం

**నందికొట్కూరు,ఆగష్టు 8, ప్రభాతవార్త:** పట్టణంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదేశాల మేరకు గురువారం జరిగిన విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికల్లో ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో 26వ వార్డు కౌన్సిలర్ మందాడి వాణి సి.యస్.ఐ. ఉన్నత పాఠశాల, హౌసింగ్‌బోర్డు కాలనీ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడానికి ఆమె తీవ్రంగా కృషి చేయడంతో చైర్మన్లు హర్షం వ్యక్తం చేశారు.



## బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్

**పాములపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్త:**



పాములపాడు మండల తహాశీల్దార్‌గా సుభద్రమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలకు ముందు చాగలమర్రి తహాశీల్దార్‌గా పనిచేస్తున్న సుభద్రమ్మను చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా నుండి పాములపాడుకు బదిలీపై వచ్చారు. ఈమేరకు కార్యాలయ సిబ్బంది, విఆర్ఓలు, తహాశీల్దార్‌తో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

## అనర్హత పింఛన్లపై విచారణ



**కొత్తపల్లి, ఆగష్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని జి వీరాపురం గ్రామంలో అనర్హత పింఛన్లపై ఎంపీడీఓ జవహార్‌బాబు గురువారం విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో తనిఖీలు చేసినప్పుడు గ్రామంలో 4 అర్హతలేని పింఛన్లు ఉన్నట్లు గుర్తించారన్నారు. వాటిపై విచారణ చేశామన్నారు. అందులో ఒక మహిళకు వికలాంగుల పింఛన్ వస్తుండేది ప్రస్తుతం ఆమె అంగన్‌వాడీ టీచర్‌గా కొనసాగుతూ ఇంకా పింఛన్ పొందుతున్నారు. అదేవిధంగా మరో ఇద్దరు మహిళలు భర్తలు చనిపోకున్నను వితంతు పింఛన్ పొందుతున్నారని వారిని విచారించగా భర్తలు చనిపోలేదని ఎక్కడ ఉన్నారో తెలియదని వారు చెప్పారన్నారు. మరో లబ్దిదారునికి ఒకే ఇంట్లో భార్య, భర్తలకు పింఛన్ వస్తుందని సామాజిక తనిఖీల్లో తెలిందన్నారు. విచారించగా భర్త తన వద్ద లేదని చెప్పారన్నారు. వీటన్నింటిపై విచారించగా ఇవి అర్హత లేని పింఛన్లుగా గుర్తించామన్నారు. వాటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీపతిరావుపేట ఎస్సీకాలనీలో.. విద్యాకమిటి చైర్మన్‌గా ఏకగ్రీవం

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**
**: విద్యాకమిటి చైర్మన్ స్వామిదాసుల వెంకటేశ్వర్లు**
**: ఉపాధ్యాక్షురాలుగా వేల్పూల శాంతిరాణి**

**ఆత్మకూరు, ఆగష్టు08, ప్రభాతవార్త:**



విద్యార్థుల భవిష్యత్‌పై టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటి చైర్మన్‌ల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం అందరికి తెలసిందే. గురువారం మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రభుత్వ అప్పర్‌ప్రైమరి పాఠశాలలో జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో విద్యాకమిటి చైర్మన్‌గా స్వామిదాసుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షురాలుగా వేల్పూల శాంతిరాణిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పాఠశాల హెచ్‌ఎం వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యను అభ్యశించిన యువకులకు విద్యాకమిటి చైర్మన్ బాధ్యతలు అప్పజెబుతే తమ పిల్లలు బాగుపడే విదంగా విద్యాకమిటి చైర్మన్ కృషి చేయాలని వివరించారు.ఈసందర్బగా ఏకగ్రీవంగా ఎంపికైన విద్యాకమిటి చైర్మన్ మాట్లాడుతూ నాపై బాద్యత వహించి ఎంతో నమ్మకంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసే విదంగా సేవలు అందిస్తానన్ని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో నాకు ఈ పదవి రావడం హర్షించదగ విషయమని కోనియడారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, నాగార్జున, మాజీ సర్పంచ్ శంకర్, ఏసన్న, బొజ్జయ్య, బీమార్జున, శివ, ఏసేపు, రాజు, ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 55 విద్యాకమిటీలు ఏకగ్రీవం.. కోరంలేక ఒకటి వాయిదా

**బేతంచెర్ల, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్‌తోపాటు ఇతర పాఠశాలల్లో 55 పాఠశాలల విద్యాకమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికకాగా పట్టణంలోని హనుమాన్‌నగర్ జెడ్పీహెచ్ స్కూల్ విద్యాకమిటీ కోరం కొరవడడంతో వాయిదాపడినట్లు మండల విద్యాశాఖ అధికారి జి.సోమశేఖర్ గురువారం తెలిపారు. ఎంబాయి జెడ్పీహెచ్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా రాజేశ్వరప్ప, వైస్ చైర్మన్‌గా సులోచనమ్మ, గోరుమానుకొండతండా ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా నేనావత్ రవీంద్ర నాయక్, వైస్ చైర్మన్‌గా అమ్మిబాయి, మహాత్మ జ్యోతిరావ్ పూలే పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా గుద్దేటి ఆంజనేయులతోపాటు మిగతా అన్ని పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిటీ సభ్యులను ఆయా



ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎంఈవో సోమశేఖర్ తెలిపారు. హనుమాన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పేరెంట్స్ కోరం కొరవడడంతో కమిటీ ఎన్నిక తాత్కాలికంగా వాయిదావేసినట్లు ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రశాంతంగా విద్యాకమిటీ ఎన్నికలను నిర్వహించుకోవడం జరిగింది.